9వ రోజు
ఊ..అంటే ఓకే..!
ఊహూ..అంటే ఉధ్బృతమే..!

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, యంత్రాంగం

'ప్రభుత్వం ఊ..అని చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరిస్తే సరి.. ఊహూ అంటే మాత్రం ఉధృతమేనని..' అంగన్‌వాడీలు ఉద్ఘాటించారు. అంగన్‌వాడీల సమ్మె బుధవారానికి తొమ్మిదో రోజుకు చేరింది. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణిశ్రీ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ అంగన్‌వాడీలు ప్రతిరోజూ ఏదో ఒకరూపంలో వినూత్నంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టనట్లుగా ఉందన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాలు ఎవరైతే తాళాలు పగలగొట్టారో వారిపై కేసులు నమోదు చేయాలని, ఆ రకంగా అంగన్‌వాడీలు సన్నద్ధం కావాలన్నారు. సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. వీరి ఆందోళనకు తిరుపతిలో హిజ్రాలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం, పి.బుజ్జి, జి.వాసు, అంగన్‌వాడీలు సుజిత, ప్రభావతి, జయలక్ష్మి, గీత పాల్గొన్నారు.

✦**రేణిగుంటలో..** సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, యుటిఎఫ్ కార్యదర్శి మురళి, ఐఎఫ్‌టియు కార్యదర్శి గంగాదేవి అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. మంచినీళ్లగుంట పాత తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె కొనసాగింది. వందవాసి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలన్నారు. కనీస వేతనం 26వేలు పెంచాలన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు ఎర్రజెండా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. హరినాథ్, ఒ.వెంకటరమణ, కుప్పస్వామి, సెల్వరాజ్, కరీముల్ల, రంగయ్య మద్దతు తెలిపారు. అంగన్‌వాడీలు ధనమ్మ, రాధ, భారతి, అంబిక తదితరులు పాల్గొన్నారు.

✦శ్రీకాళహస్తిలో ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సమ్మె కొనసాగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య సంఘీభావం తెలిపారు. నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, సక్కుబాయమ్మ పాల్గొన్నారు.

✦పిచ్చాటూరులో అంగన్‌వాడీలు భిక్షాటన చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి తమను నమ్మించి మోసం చేసి రోడ్డున పడేశారని మండిపడ్డారు.మండల కార్యదర్శి రామచంద్రారెడ్డి, నాగరాజు, శ్రీవాణి, పూర్ణిమ, ఆముద, గ్లోరీ పాల్గొన్నారు.

✦నారాయణవనంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మమ్మ, లత సమ్మెలో స్పృహ తప్పి పడిపోయారు. ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. తమ బతుకులను వీధుల్లోకి నెట్టిన జగన్మోహన్‌రెడ్డి అన్యాయాన్ని వివరిస్తూ భిక్షాటన చేశారు.

✦పుత్తూరులో తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె కొనసాగిస్తూ తొమ్మిదో రోజు అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్ మద్దతు తెలిపారు. యూనియన్ నాయకులు మునికుమారి, విజయ్‌కుమారి, హైమావతి, ధనమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

✦ వెంకటగిరిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, నాయకులు వడ్డిపల్లి చెంగయ్య మద్దతు తెలిపారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ.మంజుల, ఎన్.స్వరూపరాణి, సుభాషిణి, సుప్రియలు నాయకత్వం వహించారు. ఐసిడిఎస్ సంబంధించి ఖర్చు 80శాతం కేంద్రం, 20శాతం రాష్ట్రం భరించాల్సి ఉండగా కేంద్రం 60శాతమే భరిస్తుందన్నారు. కార్పొరేట్లకు మాత్రం లక్షల కోట్లు రాయితీలు ఇస్తోందన్నారు. కార్పొరేట్లకు ఇచ్చిన రాయితీలో ఒక్కశాతం అంగన్‌వాడీలకు కేటాయించినా రెట్టింపు జీతం ఇవ్వొచ్చన్నారు.

✦గూడూరు టౌన్‌లో శిబిరం వద్దకు ఆశా వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షురాలు కె.ఉష, కమిటీ సభ్యులు కె.జానకి, పి.సూర్యావతి, ఎస్‌కె రఫియ, పి.గురవమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, గుర్రం రమణయ్య మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ అధ్యక్షురాలు ఎ.ఇంద్రావతి, సిఐటియు నాయకులు బివి రమణయ్య పాల్గొన్నారు.

✦ బిఎన్ కండ్రిగలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భార్గవిని కలిసి వినతిపత్రం ఇస్తూ భిక్షాటన చేశారు. అంగన్‌వాడీలు కళ్లకు గంతలు కట్టుకుని నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ప్రాజెక్టు నాయకులు శోభ, కె.సుదర్శన పాల్గొన్నారు.

గూడూరులో...

రేణిగుంటలో..

పుత్తూరులో..

9న టిడిపి, జనసేన శంఖారావం..?

తిరుపతి తారకరామ స్టేడియం వేదిక
అదేరోజు ఉమ్మడి అభ్యర్థుల ప్రకటన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తెలుగుదేశం పార్టీకి అప్పటి ఎన్టీఆర్ నుంచి ఇప్పటి చంద్రబాబునాయుడు వరకూ ఎన్నికల శంఖారావం తిరుమల శ్రీవారి చెంతే పూరిస్తారు. ఈ నేపథ్యంలో జనవరి 9న టిడిపి, జనసేన ఉమ్మడి శంఖారావం పూరించనున్నాయి. జనసేన, టిడిపి మధ్య కుదుర్చుకున్న అభ్యర్థుల ఒప్పందాన్ని ప్రకటించనున్నారు. తిరుపతి నుంచి జనసేన నేత పవన్‌కల్యాణ్ పోటీలో ఉంటారని చర్చ నడుస్తోంది. అలాగే మదనపల్లి నుంచి గంగారపు రాందాస్ బరిలో నిలవనున్నారు. కుప్పం నుంచి నారా చంద్రబాబునాయుడు తెలిసిందే. పలమనేరు నుంచి ఎన్.అమరనాథ్‌రెడ్డి, పూతలపట్టు నుంచి మురళీక్రిష్ణ, చంద్రగిరి నుంచి పులివర్తినాని, జీడీనెల్లూరు నుంచి డాక్టర్ థామస్, సత్యవేడు నుంచి జెడ్డా రాజశేఖర్ ఆశించినప్పటికీ సినీ యాక్టర్‌కు ఇవ్వనున్నారు. పీలేరులో నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డికి, పుంగనూరులో రామచంద్ర యాదవ్ (పొత్తు) లేకుంటే చల్లా రామచంద్రారెడ్డిలకు ఇస్తారని చర్చ నడుస్తోంది. సూళ్లూరుపేటలో మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం, పరసారత్నం మీద పోటీ ఉంది. గూడూరు నుంచి మాజీ ఎంఎల్ఎ సునీల్‌కుమార్‌ను పోటీలో పెట్టే యోచన ఉంది. వెంకటగిరి నుంచి రామక్రిష్ణరెడ్డి బరిలో నిలవనున్నారు. ఏదిఏమైనప్పటికీ జనవరి 9 నాటికి ఉమ్మడి చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు సంబంధించి అభ్యర్థుల ప్రకటన చేసే అవకాశం ఉంది.

వైసిపిలో శరవేగంగా మార్పులు

తిరుపతి ఎంపి అభ్యర్థిగా నారాయణస్వామి
విద్యానందరెడ్డికి చిత్తూరు, జీడీనెల్లూరుకు రాజేష్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రతిపక్షం బలంగా ఉన్న నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమ ఉద్దీనులుగా అభ్యర్థులను రంగంలోకి దింపుతోంది. తిరుపతి పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని నిలబెట్టనుంది. ప్రస్తుతం ఎంపిగా ఉన్న గురుమూర్తిని సత్యవేడు అసెంబ్లీకి బదలాయించనున్నట్లు సమాచారం. చిత్తూరు ఎంఎల్ఎగా ఉన్న ఆరణి శ్రీనివాసులును మార్చి ఆ స్థానంలో ఎస్ఆర్‌పురం మండలానికి చెందిన ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ విద్యానందరెడ్డిని బరిలో దింపనుంది. ఈ నేపథ్యంలోనే 50వేల మందికి చిత్తూరు నియోజకవర్గంలో సిఎం పుట్టినరోజు పురస్కరించుకుని గురువారం బట్టలు పంపిణీ చేయనున్నారు. జీడీనెల్లూరు నియోజకవర్గంలో మాజీ మంత్రి గుమ్మడి కుతూహలమ్మ కుమారుడు రాజేష్‌ను పోటీలో పెట్టాలని అధిష్టానం యోచిస్తోంది. ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పది స్థానాల్లో కొత్త మోహాలు, మార్పులు జరగనున్నాయి.

విజయపథంలో అమరరాజా : గల్లా జయదేవ్

ప్రజాశక్తి - రేణిగుంట

అమరరాజ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ గొప్ప విజయాలతో ముందుకు సాగుతోందని చైర్మన్ జయదేవ్ గల్లా స్పష్టం చేశారు. బుధవారం కరకంబాడి సమీపంలోని అమరరాజ పారిశ్రామిక కర్మాగారంలో 38వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్ చైర్మన్ జయదేవ్ గల్లా మాట్లాడుతూ తమ వ్యాపారాలన్నింటి కోసం అపార అవకాశాలను కలిగి ఉన్న నూతన భవిష్యత్తులోకి అడుగుపెడుతున్నప్పుడు తమ ప్రయాణంలో ప్రతి అడుగులో ఎల్లప్పుడూ ముందుంటామని తాము విశ్వసిస్తున్నామన్నారు. గత 38 సంవత్సరాలలో తాము నిర్వహిస్తున్న పరిశ్రమలను పునర్నిర్వచించామన్నారు. గొప్ప విజయాలతో ముందుకు సాగగలమని గట్టిగా నమ్ముతున్నామని అన్నారు. 1985లో అమర రాజ పవర్ సిస్టమ్స్‌గా కార్యకలాపాలను ప్రారంభించిన గ్రూప్ ఇప్పుడు 6 కంపెనీలు 17 వ్యాపారాలు, 16వేలకు పైగా ఉద్యోగుల సంఖ్యతో అభివద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు గ్రామీణ పారిశ్రామికవేత్తలను ఎంపిక చేసి వారికి 3 లక్షల నగదు బహుమతి అమర రాజా కు చెందిన మార్కెటింగ్ హెచ్ఆర్, ఫైనాన్స్ సప్లై చెయిన్ సి ఎక్స్ ఓ లతో ఒక సంవత్సరం పాటు మెంబర్‌షిప్ అందించామన్నారు. అమర రాజా లో 25 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న 135 మంది ఉద్యోగులకు లాంగ్ సర్వీస్ అవార్డ్స్ అందించారు. భారతదేశపు తొలి మహిళా ఐపీఎస్ అధికారి డా. కిరణ్ బేడీ మాట్లాడుతూ ఉద్యోగులను చైతన్యపరిచారు. కేరళకు చెందిన ఒక బందం ప్రసిద్ధ యుద్ధ కళల రూపం కలరి పయట్టు గొప్ప సంప్రదాయాన్ని కళ యొక్క 3వేల సంవత్సరాల చరిత్రను ప్రదర్శించిందన్నారు. అనంతరం కేరళ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అమర రాజా వ్యవస్థాపక చైర్మన్ డా. రామచంద్ర నాయుడు గల్లా, గల్లా అరుణ కుమారి, డాక్టర్ రమాదేవి గౌరినేని, హర్షవర్ధన్ గౌరినేని, విక్రమాదిత్య గౌరినేని, సిద్ధార్థ్, అశోక్ గల్లా పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

సిఐటియు, ఉపాధ్యాయ సంఘాల మద్దతు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్‌చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి డిమాండ్‌చేశారు. ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన సమ్మె తిరుపతి జిల్లాలో జయప్రదం అయ్యింది. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ నిరసన జరిగింది. జిల్లాలోని 34 మండలాల నుంచి పెద్దసంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. రెగ్యులరైజ్ చేస్తానని మాట ఇచ్చి నాలుగున్నరేళ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఎన్నికల ముందు ఓ మాట, తర్వాత మరో మాట మాట్లాడుతూ ఓడ దాటాక బోడి మల్లన్న చందంగా జగన్మోహన్‌రెడ్డి తీరు ఉందన్నారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేలు అమలు చేయాలని, హెచ్ఆర్ఏ, డిఏతో కూడిన వేతనాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం సుప్రీంకోర్టు నిర్ణయించినా రాష్ట్రంలో అమలు చేయడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని గుర్తు చేశారు. హెచ్ఆర్ పాలసీని నిర్ణయించాలని, 62 ఏళ్ల కాలానికి పదవీ విరమణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణిశ్రీ, సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం, లక్ష్మి, తిరుపతి జిల్లా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గండికోట నాగ వెంకటేష్ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నేతలు మాధవయ్య, ప్రదీప్ కుమార్, మునికష్ణ, వాసవి, మోహన్, ధనపాల్, జనార్ధన్, లలిత, ప్రసాద్, ప్రశాంత్, శివ, వేణు, రమణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ మద్దతు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) నేతలు హాజరై తమ మద్దతును ప్రకటించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ముత్యాల రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి. నిర్మల, జిల్లా కార్యదర్శి అవనిగడ్డ పద్మజ, బండి మధుసూదన్ రెడ్డి, సి. సురేష్, మోహన్, బాష తదితరులు యుటిఎఫ్ అండగా ఉంటుందని సమగ్ర శిక్ష ఉద్యోగులకు భరోసానిచ్చారు.

మెడికల్ రెప్స్ సమ్మె

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మందుల ధరలు తగ్గించాలని, మందులపై జిఎస్‌టి ఎత్తి వేయాలని మెడికల్ రిప్రజెంటేటివ్‌ల దేశవ్యాప్త ఒక్కరోజు సమ్మెలో భాగంగా తిరుపతి పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ ఆధ్వర్యంలో విజయవంతం చేశారు. రామక్రిష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక చట్టాల మార్పును వ్యతిరేకిస్తున్నామన్నారు. యాజమాన్యాల దాడులు ఎక్కువయ్యాయని,పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక రిప్రజెంటేటివ్‌లు మృతిచెందుతున్నారన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు గండికోట నాగ వెంకటేష్ సంఘీభావం తెలిపారు. యూనియన్ కార్యదర్శి రాజేష్, రాష్ట్ర కమిటి సభ్యులు ఆనంద్, యూనియన్ నాయకులు కిరణ్, శ్రీనివాస్ నాగరాజు, రాజగోపాల్ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న రామకృష్ణ

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా అక్బర్, భగత్ రవి

ప్రజాశక్తి - క్యాంపస్

విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని, నాలుగో మహాసభను దిగ్విజయంగా పూర్తి చేసుకుని జిల్లా నూతన కమిటీని ఎను నకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్ పేర్కొన్నారు. నూతన నాయకత్వం విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా అక్బర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా – భగత్ రవి, జిల్లా ఉపాధ్యక్షులుగా అశోక్, హరి, తేజ, సహాయ కార్యదర్శులుగా హరిత, వినోద్, రవి, ప్రసాద్, తొమ్మిది మందిని ఆఫీస్ బేరర్స్‌గా, 19 మందితో ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఏర్పడింది. నూతన కార్యదర్శి రవి మాట్లాడుతూ తిరుపతి జిల్లా లో ప్రభుత్వ హాస్టల్ సమస్యల పై, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు నూతన హాస్టల్ కై, టీటీడీ విద్యా సంస్థలోని సమస్యల పై పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు.

పోలీసులకు 'హీరో'వాహనాలు

ప్రజాశక్తి - సత్యవేడు

సత్యవేడు మండలంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ పరిశ్రమ అయిన హీరో పరిశ్రమ సి.ఎస్.ఆర్ నిధులతో తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డికి, జిల్లా పోలీసు శాఖ అవసరాల నిమిత్తం 80 హీరో గ్లామర్ మోటారు సైకిళ్లను వితరణగా అందించారు. గతంలో 120 ద్విచక్ర వాహనాలు వితరణగా ఇవ్వగా ఈసారి 80 వాహనాలు ఇచ్చారు. మొత్తం 200 వాహనాలను అందించారు. ఈ కార్యక్రమంలో హీరో పరిశ్రమ సెక్యూరిటీ చీఫ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ కిరణ్ పాల్గొన్నారు

మాస్టర్‌ప్లాన్ రోడ్లను వేగవంతం చేయండి

తిరుపతి టౌన్ : నగరంలో నిర్మిస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్లానింగ్ అధికారులతో బుధవారం సాయంత్రం కమిషనర్ హరిత ఐఏఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు తొలగించేందుకు నూతన మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటి ప్లానర్ బాలసుబ్రమణ్యం, సర్వేయర్ కోటేశ్వర రావు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశి ఘట్టానికి భద్రతా ఏర్పాట్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల వైకుంఠ ఏకాదశికి దాదాపు 1500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. నగరవ్యాప్తంగా తొమ్మిది ప్రాంతాలలో వైకుంఠ ఏకాదశి దర్శనం టోకెన్లు జారీ చేయనున్నారు. క్యూలైన్లలో భక్తులు సహనం పాటించి తోపులాటకు ఆస్కారం లేకుండా టోకెన్లు పొందాలని ఎస్పి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. 23న ఏకాదశి, 24న ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని పోలీసు అతిథిగృహంలో సమీక్ష నిర్వహించారు. టిటిడి చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ నరసింహ కిషోర్ పాల్గొన్నారు. ఏకాదశి ద్వాదశి రోజులతో పాటు మొత్తం 10 రోజులు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం వుంటుంది. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో టోకన్ల జారీ చేయు కేంద్రాలలోని క్యూలైన్లలో తోపులాటలు జరగకుండా, అలాగే రద్దీని క్రమబద్ధికరించడానికి తగినంత పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, విమల కుమారి నేర విభాగం, లక్ష్మీనారాయణ రెడ్డి సాయుధ దళం, గిరిధర ఎస్బి డిఎస్పి పాల్గొన్నారు.

విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్‌కు ప్రోత్సాహకం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జిల్లాలో జగనన్న విదేశీ విద్యాదీవెన కింద 14 మంది విద్యార్థులకు 1,46,68,708 మందికి, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద నలుగురు విద్యార్థులకు నాలుగు లక్షలు జమయినట్లు కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి వెల్లడించారు. తిరుపతి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులతో, లబ్దిదారులతో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మెగా చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ ఇన్చార్జి అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ సాధికార అధికారి సూర్య నారాయణ పాల్గొన్నారు.

వాహనాల్లో బ్యాటరీలు చోరీ

ప్రజాశక్తి- నారాయణవనం

నారాయణవనంలో మంగళవారం రాత్రి పలు చోట్ల బ్యాటరీల చోరీ జరిగాయి. కీలగరం దళితవాడ వద్ద పార్కింగ్ చేసి పెట్టిన ట్రాక్టర్లలో బ్యాటరీలను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. నారాయణవనం పెట్రోల్ బంకు వద్ద సమీపంలో శంకర్ వెల్డింగ్ చేసే వ్యక్తి ఇంటి ముందర పార్కింగ్ చేసిన ఒక ట్రాక్టర్, అతని ఆటోలో బ్యాటరీని దొంగిలించారు అలాగే కీలగరం దళితవాడ సమీపం స్కూలు వద్ద పార్కింగ్ చేసిన మరో మూడు ట్రాక్టర్లలో బ్యాటరీలను చోరీ చేయడం పట్ల ట్రాక్టర్ యజమానులు దాదాపు 20 వాహనాల్లో బ్యాటరీలు చోరీ చేశారని ఆందోళన చెందుతున్నారు. బ్యాటరీల చోరీకి పాలబడిన వారిని పట్టుకుని న్యాయం చేయాలని వేడుకుంటున్నారు

సచివాలయ భవనం ప్రారంభం

నారాయణవనం : కీలగరం సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ భూహక్కు చట్టం రద్దు చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఏపీ భూహక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ చట్టంతో ప్రజల భూములపై లీగల్ పరిజ్ఞానం లేని అధికారులే శాసించే ప్రమాదం ఉందన్నారు. ఏపీ భూహక్కు చట్టం సామాన్య ప్రజల భూములకు రక్షణ ఉండదని, ఈ చట్టం పేదల పాలిట శాపంగా మారుతుందని హెచ్చరించారు. న్యాయ పరిజ్ఞానం లేని అధికారుల నిర్ణయాలతో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.డిసెంబర్ 1 నుంచి తిరుపతి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసనలు చేపట్టామన్నారు. తిరుపతి కోర్టు ముందు బుధవారం నిరసనకు దిగిన అడ్వకేట్లు ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ సర్కిల్ ముందు మానవహారం నిర్వహించారు. గురువారం బైక్ ర్యాలీ చేపట్టి ఆర్టీసీ బస్టాండ్ ముందు మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రం ఇవ్వనున్నారు.బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వెంకటకుమార్ , ఉపాధ్యక్షుడు టి. గోపిచంద్, ప్రధాన కార్యదర్శి ఎం.మురళి, మహిళా ప్రతినిధి వై.కె.మల్లీశ్వరిదేవి, సీనియర్ న్యాయవాదులు కంచి ప్రకాశం, ప్రభాకర్ నాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు యోగానంద్, బి.ఉషాకిరణ్, టి.దినకర్, సామంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

నాగయ్య ఆశయ సాధనకు కృషి: మల్లికార్జున్ రెడ్డి

పోస్టర్ను ఆవిష్కరిస్తున్న మల్లికార్జున్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దళితుల ఆశయ సాధన కోసం శ్రమిస్తూ దళిత జనోద్ధరణ నాయకుడిగా దిగిన నాగయ్య ఆశయ సాధన కోసం కె.నాగయ్య మెమోరియల్ ట్రస్ట్ అసోసియేషన్ను ఏర్పాటు చేశామని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు అంటరాని వారిగా దేవాలయాల్లో ప్రవేశం లేని నాటి నుండి తిరుపతిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసే వరకు నాగయ్య తన వంతు బాధ్యతగా దళిత జనోద్ధరణకు అహర్నిశలు శ్రమించారన్నారు. 1996లో నాగయ్య సేవలను గుర్తించిన అప్పటి కలెక్టర్ అంబేద్కర్ రత్న బిరుదును ఇచ్చారన్నారు. నాగయ్య సేవలను కొనసాగించడానికి డాక్టర్ కె నాగయ్య, మెమ్మోరియల్ ట్రస్ట్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేశామని ఆసక్తిగల దళిత యువత నాగయ్య ఆశయ సాధన కోసం చేసే కార్యాచరణలో భాగం కావా లని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటప్రసాద్, గురవయ్య, సదయ్య పాల్గొన్నారు.

పిచ్చి మొక్కల తొలగింపు

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీలోని వీధుల్లో ప్రజలకు ఇబ్బందిగా మారిన పిచ్చి మొక్కలను పంచాయతీ కార్యదర్శి ఇందిరా ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ మునిరాజా జేసీబీతో తొలగించి శుభ్రం చేశారు. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

దేవాలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - గూడూరు రూరల్: గూడూరు తాళమ్మ దేవస్థానం అభివృద్ధికి చేయూతనందిస్తామని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు పేర్కొన్నారు. ఆలయం లోని ప్రహరీ గోడ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహకారంగా ఒక లక్ష రూపాయలను అందించనున్నామన్నారు. నెల రోజుల్లో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈయన వెంట ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పీఎంఏవై బోర్డుల పరిశీలన

ప్రజాశక్తి -వెంకటగిరి: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా నిర్మించిన ఇళ్లను సెంట్రల్ మానిటరింగ్ టీం సభ్యులు బుధవారం పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై ద్వారా నిర్మించిన ఇళ్లకు పీఎంఏవై బోర్డులను ఏర్పాటు చేస్తున్నారా... లేదా? విజయవాడ విజిలెన్స్ టీం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టీం సభ్యులు పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజలకు ప్రభుత్వ గృహాలను ఏర్పాటు చేస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ నిబంధనలు పాటిస్తున్నారా? లేదా అనే ఉద్దేశంతో పరిశీలించామన్నారు. ఈ పరిశీలనలో హౌసింగ్ డీఈ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ మోహనరావు, డి జఫరుల్లా ఖాన్, ఏఈ మురళి పాల్గొన్నారు.

ఆరు నెలల్లో సమస్యలకు పరిష్కారం: బొజ్జల రిషితారెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే 'ఇంటింటికీ బొజ్జల' కార్యక్రమంలో ప్రజలు తెలియపరుస్తున్న అన్ని సమస్యలను పరిష్కారం చూపుతామని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి పేర్కొన్నారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆమె పట్టణంలోని 26, 27వార్డుల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, కిట్టు, అనిత పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతతో పని చేయాలి: ఎంపిడిఓ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో సచివాలయ సిబ్బంది బాధ్యతా యుతంగా పని చేయాలని ఎంపీడీవో సాయి లహరి ఆదేశించారు. మండలంలోని పార్లపల్లి సచివాలయాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా' లో భాగంగా క్రీడాకారులను ఎంపిక చేయాలన్నారు. ఇందులో యువతులను ఇచ్ఛితంగా ఎంపిక చేయాలన్నారు.

వైసిపి ప్రభుత్వ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి -కేవీబీపురం: కెవిబిపురం మండలంలోని తిమ్మసముద్రం సచివాలయంలో 'జగనే రాష్ట్రానికి ఎందుకు ముఖ్యమంత్రి కావాలి?' అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మునిలక్ష్మీ నందకుమార్, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా నందకుమార్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ కార్పొరేట్ విద్య, వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ వైసిపిని అధికారంలోకి తీసుకురావా లన్నారు. ఈ కార్యక్రమంలో గవర్ల కృష్ణయ్య, ఎంపీడీవో రామ చంద్రయ్య, తహశీల్దారు శ్రీదేవి, జగదీష్, హరి, నాగయ్య, వసంతరావు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

రూడావ్కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ ఎన్ఎస్యుఐ జాతీయ ఇన్చార్జి రూడావ్ కు రేణిగుంట విమానాశ్రయం లో ఘన స్వాగతం లభించింది. తిరుపతి ఎన్ఎస్యుఐ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, తిరుపతి జిల్లా అధ్యక్షులు షేక్ జావేద్ పార్టీ కండువా కప్పి ఘన స్వాగతం పలికారు.

క్రీడా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎంపివాడ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే ప్రాంతానికి చెందిన సౌత్ వెస్ట్ ఇంజనీర్ ఈ లోకేష్ బుధవారం క్రీడా సామగ్రి వితరణ చేశారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి రవికాంత్, స్థానికులు ఇ చంటి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- ఏర్పేడు: ఏర్పేడు మండలం ఎండి పుత్తేరి గ్రామంలో గత మూడు నెలల క్రితం మృతి చెందిన హరిజనవాడకు చెందిన కన్నఅమ్మలు, అరుంధతి వాడకు చెందిన జ్ఞాన ప్రసూన, కయ్యనగడ్డకు చెందిన సుందరం మునిరత్నమూలాని కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిర్వహణ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి బియ్యపు ఆదర్శ రెడ్డి అందించి వారి కుటుంబాలను ఆదుకొంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సుబ్రమణ్యం యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా టీఎంఆర్ హైస్కూల్ డైరెక్టర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - చిట్టమూరు: చిట్టమూరు మండలం కొత్తగుంట లో ఉన్న టీఎంఆర్ హై స్కూల్ డైరెక్టర్ తంబిరెడ్డి విజయలక్ష్మి జన్మదిన వేడుకలు బుధవారం హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు హైస్కూల్ డైరెక్టర్ విజయలక్ష్మి కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. మండలంలోని రాఘవేంద్రపురం, గొల్లల నెట్ట, ఎల్లారు గ్రామాల్లో గిరిజన వృద్ధులు 150 మందికి దుప్పట్లు, భోజనం, స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. విద్యతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని గిరిజనులు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎంఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రహీమ్ తుల్లా, మేనేజర్ ఆశా సీనియర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

దుప్పట్లు పంచిపెడుతున్న టీఎంఆర్ హైస్కూల్ డైరెక్టర్ విజయలక్ష్మి

పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : ఈ నెల 14 వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 67వ ఎస్ జి ఎఫ్ అండర్ 19 హాకీ బాలికల అంతర్ జిల్లాల పోటీలలో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు 8 మంది పాల్గొని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇద్దరు జాతీయ స్థాయికి ఎంపిక కావడంతోపాటు ఏపీ రాష్ట్ర ఉత్తమ హాకీ క్రీడాకారిణిగా ఎంపికవడంతో పాటు అవార్డును కూడా సొంతం చేసుకోవడం హర్షించదగ్గ విషయమని వీరందరినీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి భువనేశ్వరి అభినందించి, క్రీడలు జీవన భాగంలో మనోరంజక సాధనలో ముఖ్య భాగమని పేర్కొన్నారు. పి.రుక్మిణి ద్వితీయ సంవత్సరం ఎం ఈ సి, జాతీయ ఉత్తమ క్రీడాకారిణి, పి భానుప్రియ ద్వితీయ సంవత్సరం బైపిసి, జాతీయ స్థాయికి ఎంపికైంది. డి మౌనిష, ఎంపీసీ జె హైమావతి బాయ్ ద్వితీయ సంవత్సరం సిఇసి పి సాత్విక జూనియర్ సిఇసి, పి సుప్రియ, జూనియర్ ఎంఇసి, వి వైష్ణవి, జూనియర్ బైపిసి, దివ్య, ధనుష్, జూనియర్ సిఇసి వీరితో పాటు డిసెంబర్ 9 నుంచి 12 వరకు జరిగిన 67 వ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఎ లావణ్య ద్వితీయ సంవత్సరం సిఇసి జాతీయ స్థాయికి ఎంపికైంది. వీరందరికీ శిక్షణ ఇచ్చిన కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతిని, ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి -సూళ్లూరుపేట: మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు నాయకులు కోరారు. సిఐటియు ఆఫీసులో సూళ్లూరుపేట మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ మీటింగుకు అధ్యక్షులు ఎస్.సాంబశివయ్య అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఈ నెల 26, 27వ తేదీ అర్ధరాత్రి నుండి సమ్మెలోకి వెళుతున్నామని అందరూ సహకరించాలన్నారు. వారి సమస్యలు న్యాయమైనవని అందుకు ఇతర కార్మికులు, ప్రజలు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు బి.పద్మనాభయ్య, రమణయ్య,కె.లక్ష్మయ్య, భవన నిర్మాణ కార్మికుల జిల్లా అధ్యక్షులు,మున్సిపల్ నాయకులు రామయ్య, పళని, కార్మికులు హాజరయ్యారు.

గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాశక్తి- ఏర్పేడు : ఏర్పేడు మండలంలోని సీతారాంపేట గ్రామ శివారు ప్రాంతాల్లో గాజుల బావి లో బుధవారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో గుర్తుతెలియని మహిళ వయస్సు సుమారు 55 సంవత్సరాలు వుటుందని, స్థానిక గ్రామస్తులు గుర్తించి 100 కాల్ ద్వారా సమాచారం అందుకుని బావిలో నుంచి వెలుపలకు తీశారు. సదరు గుర్తు తెలియని మృతురాలి పేరు చిరునామా వివరాలు తెలిస్తే వెంటనే తగిన సమాచారాన్ని ఏర్పేడు పోలీస్ స్టేషన్ సిఐ శ్రీహరి 9440900729 , ఎస్ఐ 9573503036 నంబర్లకు సమాచారాన్ని అందించాలని తెలిపారు.

ఎర్ర చందనం దొంగల గుర్తింపు

మీడియా ముందు ప్రవేశపెట్టిన డిఎస్పి

మీడియాతో మాట్లాడుతున్న డిఎస్పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండలం అమావాస్య రెడ్డి కండ్రిగ గ్రామానికి సమీపంలో ఓ ప్రైవేటు లైసెన్సు గొడౌన్లో నిలువ ఉంచిన ఎర్రచందనం దుంగలను అపహరించిన స్మగ్లర్ ముఠాను మంగళ వారం దాసుకుప్పం బస్ స్టాప్ వద్ద స్థానిక పోలీసు అధికారులు పట్టుకున్న సంగతి విదితమే. నిందితులను బుధవారం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సిఐ శివకుమార్ రెడ్డి పర్యవేక్షణలో పుత్తూరు డిఎస్పి శ్రీనివాస రావు అధ్యక్షతన స్థానిక ఫారెస్ట్ రేంజర్ జయ ప్రసాదరావు సమక్షంలో బుధవారం మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఎర్రచందనం దొంగలను,స్వాధీనం చేసుకున్న వాహనాలను, వస్తువులను చూపారు. ఈ సందర్భంగా పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు మాట్లా డుతూ ఇందుకు సంబంధించి 16 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు 50 లక్షల రూపాయలు విలువ చేసే 40 ఎర్ర చందనం దుంగలతో సహా 18,100 రూపాయలు నగదు, మినీ లారీ, రెండు కార్లు, 14 మొబైల్ ఫోన్లు, సీసీ కెమెరాల డివిఆర్ బాక్స్, కత్తి, గుడ్డతో తయారుచేసిన గ్లౌజులు, 20 అడుగుల నూలుతాడు, స్టార్లెక్ పెయింటింగ్ డబ్బా తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కొత్తమారి కుప్పం పంచాయతీ అమావాస్ రెడ్డి కండ్రిగ సమీపంలో తమిళనాడు రామచంద్రన్ కి చెందిన మామిడి తోటలో ఎర్రచందనం నిల్వకు సంబంధించి లైసెన్సుడు గొడౌన్ ఉందని, ఈ నేపథ్యంలో డిసెంబర్ 17వ తేదీ రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు మామిడి తోటలోకి ప్రవేశించి కాపలా దారులుగా ఉన్న అరకయ్య, ఆనందయ్య, చెల్లమ్మ తదితరులను కత్తితో చంపుతానని బెదిరించి వారిని తాళ్లతో బంధించి ఎర్రచందనం గొడౌన్లోకి ప్రవేశించి 50 లక్షల రూపాయలు విలువచేసే రెండున్నర టన్నుల 45 ఎర్రచందనం దుంగలు మినీ లారీలో తరలించుకు వెళ్లారని తెలిపారు. మామిడి తోట యజమాని రామచంద్రన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేశామని తెలిపారు. తిరుపతి ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సిఐ శివకుమార్ రెడ్డి పర్యవేక్షణలో సత్యవేడు, వరదయ్యపాలెం ఎస్ఐలు శ్రీకాంత్ రెడ్డి, నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేశామని డిసెంబర్ 19వ తేదీన దాసుకుప్పం బస్ స్టాప్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఎర్రచందనం దుంగలు పట్టు పడ్డట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో మొత్తం 16 మంది పనిచేస్తున్న చెన్నై థౌసండ్ లైట్స్కు చెందిన చంద్రశేఖర్(40), , తిరుచిరాపల్లి జిల్లా కేకే నగర్ కు చెందిన తిరుచ్చి డిఆర్ఎం ఆఫీసుకు సంబంధించి సూపరింటెండెంటు నాగరాజన్ (57) ఉన్నారని ఆయన పేర్కొన్నారు. మిగిలిన వారు తమిళనాడు నెల్వేలికు చెందిన శాంత కుమార్(48), తిరునల్వేలి జిల్లా కదిరేసన్(29), క్రిష్ణగిరి జిల్లా సుండే కుప్పం చెందిన శేఖర్(44), చిన్నారసు(30), తిరునల్వేలి జిల్లా సురేష్(32), సేలం జిల్లా అత్తూరు తాలూకా చెందిన సెల్వం(42),సెల్వరాజ్(36), కళ్లకురిర్చి జిల్లా శివ(31), సేలం జిల్లా చంద్రన్(38), సత్య రాజ్(26), అన్నాదొరై(33), రాజేంద్రన్(35) చిన్న తంబి(52) చెన్నై తిరువత్తూరుకు చెందిన జువనైల్ తదితరులు ఉన్నారని ఆయన వివరించారు. ఈ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న చెన్నైకి చెందిన వెంకటాచలం, నెల్వేలి చెందిన మురుగేషన్, సేలం జిల్లాకు చెందిన మూర్తి ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు జరిపి నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన సత్యవేడు సిఐ శివకుమార్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, వరదయ్యపాలెం ఎస్ఐ నాగార్జున రెడ్డిని ఈ సందర్భంగా పుత్తూరు డిఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం ఎస్ఐ ఓబయ్య, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

15 లోపు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పూర్తికి చర్యలు..

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే

ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సిబ్బందితో చర్చిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నూతన భవన నిర్మాణాలు జనవరి 15వ తేదీ నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని రోగులకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వరప్రసాద్ రావు , ఎమ్మెల్సీ మేరీగ మురళి హాజరయ్యారు. నూతన భవన నిర్మాణాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఆస్పత్రి బ్లాక్కు కావలసిన వసతులపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం 22 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందని నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. జనవరి 15వతేదీ నాటికి నిర్మాణం పూర్తి అయ్యేందుకు తీసుకుంటామని వెల్లడించారు. ఆక్సిజన్ ప్లాంట్ మరమ్మతులో ఉందని రెండు రోజుల్లోగా రిపేరు చేయిస్తామని పేర్కొన్నారు. గూడూరు ప్రాథమిక హాస్పిటల్ ను జిల్లా హాస్పిటల్గా మార్చాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు కొండారెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంటు షరీనా పాల్గొన్నారు.

అతిథులకు జ్ఞాపికను అందిస్తున్న ఆదిశంకర ఇంజినీరింగు కళాశాల డైరెక్టర్

'ఆదిశంకర' లో బయో మెడికల్ అప్లికేషన్పై అవగాహన

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు పట్టణ పరిధిలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ లో భాగంగా మిజోరాం సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పివి నాగాంజనేయులు ఆధ్వర్యంలో ఇంటెజెన్స్ ఇన్ బయో మెడికల్ అప్లికేషన్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పెంచలయ్య మాట్లాడుతూ అధ్యాపకులు ఇలాంటి ప్రోగ్రాం ద్వారా ఎన్నో నూతన విషయాలను తెలుసుకొని మరెన్నో నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకోవచ్చన్నారు. త్వరలో సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ను ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మోహన్, డాక్టర్ రమేష్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

తేనెటీగ ఉత్పత్తితో ఆర్థికాభివృద్ధి

- ఆచార్య షంసుల్ బహ్రి అబ్దుల్ రజక్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో తేనెటీగల పెంపకం, అభివృద్ధి అనే అంశంపై రెండు రోజులు అంతర్జాతీయ కార్యశాల డిసెంబర్ 20వ తేదీ 2023,సావేరి సమావేశ మందిరం లో ప్రారంభమైంది. ఈ కార్యశాలను బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ ఉమెన్ ఐసిటీ ఫ్రాంటేయర్ ఇనిషియేటివ్ (వైఫై) , సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ సంయుక్తంగా నిర్వ హించారు. ఈ కార్యశాల డీన్ ఆఫ్ సైన్స్ ఆచార్య పి సుజాతమ్మ అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథి అయినా ఉప కులపతి ఆచార్య డి భారతీ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య జాన్.సుష్మా అతిథులను సన్మానించారు.

క్రైం న్యూస్

పోలీసుల అదుపులో వున్న గంజాయి, నిందితులు

80 కేజీల గంజాయి పట్టివేత

- ఐదుగురు అరెస్ట్ , రెండు కార్లు స్వాధీనం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : యథేచ్ఛగా గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తులను ఎస్ఇబి అధికారులు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు చేపట్టామని ఇందులో భాగంగా చిలకూరు మండలం బుదనం జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు నిందితులను బుధవారం అరెస్టు చేసి 80 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తిరుపతి జిల్లా ఎస్ఈబి ఏఎస్పీ రాజేందర్ వెల్లడించారు. గూడూరు పట్టణం లోని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో తిరుపతి జిల్లా ఎఎస్పి రాజేందర్ విలేకరులతో మాట్లాడుతూ గంజాయి సరఫరాకు పాల్పడ్డ నిందితులను, సీజ్ చేసిన గంజాయి వాహనాలను మీడియాకు చూపించారు. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా జరగకుండా నిరంతరం తనిఖీలు జరుగుతున్నాయని ఈ క్రమంలో చిల్లకూరు బుధనం జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణకు చెందిన ఐదుగురు రెండు వాహనాలలో నర్సీపట్నం నుండి 80 కేజీల గంజాయిని కర్ణాటక చెన్నపట్నం తీసుకు వెళుతుండగా తనిఖీలో పట్టుకున్నామన్నారు. గంజాయి విలువ 16 లక్షల రూపాయల వరకు ఉంటుందని, నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నామని పేర్కొన్నారు. ఎక్కడా మత్తు పదార్థాలు రవాణా కాకుండా సెబ్ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని ప్రజలు గంజాయి అక్రమ రవాణా గురించి తెలిసిన సమాచారాన్ని సెబ్ అధికారులకు తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ విజయకుమార్, ఎస్ఐ శేషమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులతో నేదురుమల్లి సమీక్ష

మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నాయకులతో సమీక్షిస్తున్న నేదురుమల్లి రామ్కుమార్రెడ్డి

ప్రజాశక్తి - వెంకటగిరి: వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ఎన్జెఆర్ భవనంలో మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, నాయకులతో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ ఛైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమీక్షించారు. ఈ సమావేశంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నాయకులు, కార్య కర్తలు సైనికుల్లా పనిచేసి 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్య త అందరిపై ఉందన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం నాయకత్వం ఆవశ్యకతను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని ఈ కార్యక్రమం లో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

నేదురు మల్లి పరామర్శ

వెంకటగిరి రూరల్ మండలం కలపాడు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు బాలకృష్ణారెడ్డి ఇటీవల మరణించడంతో బుధవారం ఆయన ఉత్తర క్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఉపాధి కల్పనే జాబ్ మేళా లక్ష్యం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : యువతకు మెరుగైన జీవితం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'జాబ్ మేళా ఏర్పాటు చేసిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు జి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ('ఏపీ ఎస్ ఎస్ డి సి), కళాశాల జెకెసి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉద్యోగ మేళా నిరుద్యోగులకు సువర్ణా వకాశమని విద్యార్థులు, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి ఆర్కె రోజా సోదరుడు శ్రీరాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చదువుకొన్న ఏ వ్యక్తి నిరుద్యోగిగా వుండకూడదని ఈ జాబ్ మేళాకు ప్రతిష్టా త్మక కంపెనీలు వచ్చాయన్నారు. ఈ జాబ్ మేళాకు మొత్తం 23 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారని మొత్తం 321 మంది నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరు కాగా 127 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి (డిఎస్డిఓ) గుణశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ మున్సిపల్ ఛైర్మన్ ఆనంగి హరి, వైస్ ఛైర్మన్లు జయప్రకాష్, శంకర్బీ కళాశాల ప్రతి నిధులు టి నరసింహులు, జెకెసి కోఆర్డినేటర్ సంధ్య డాక్టరు పి సుజన, కిషోర్, రసూల్, స్కిల్ డెవలప్ మెంటు ప్రతినిధులు చైతన్య, ఆఫ్రిన్, అధ్యాపకులు, నిరుద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్మేళాలో పాల్గొని ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

జగన్ పుట్టిన రోజు కానుకగా పాట విడుదల

జగన్పై రూపొందించిన పాటను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆ పాటను ఆవిష్కరించారు. తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యా లయంలో భారత్ అత్యున్నత క్రీడాకారులైన టీమిండియా క్రికెటర్ అంబటి రాయుడు, ఇండియన్ బ్యాట్మెంటన్ ప్లేయర్ పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్, ఇండియన్ ఆర్చర్ జ్యోతి సురేఖ, డీఫ్ ఇండియన్ టెన్నిస్ ప్లేయర్ జఫ్రిన్ షేక్, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చేతులు మీదుగా ఈ పాటను బుధవారం విడుదల చేశారు. జగనన్నపై తాను రాయించిన ఈ పాటకు మంచి ప్రజాదరణ దక్కు తుందని ఎమ్మెల్యే తెలిపారు. జగనన్న పుట్టిన రోజును పురస్కరించుకుని తాను చేస్తున్న పాటలు ఇప్పటికే మంచి ప్రజాదరణ పొందాయన్నారు.

26న ఎంబీఏ ఎంసీఏ లకు స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంబీఏ, ఎంసీఏ, ఎంబీఏ ఇన్ మీడియా మేనేజ్మెంట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తున్నట్లు ఆయా విభాగాల అధిపతులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఐసెట్ 2023లో ఉత్తీర్ణత సాధించిన మహిళా అభ్యర్థులు ఇప్పటి వరకు అడ్మిషన్లు పొందని వారు ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులని పేర్కొన్నారు. ఈ కోర్సులో అర్హులైన విద్యార్థినులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో సహా ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఆయా విభాగాల అధిపతుల చాంబర్లో హాజరుకా వాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎస్పియంవివి.ఏసి.ఇన్ వెబ్ సైట్ ను సంప్రదించాలని కోరారు.

స్కౌట్స్, గైడ్స్ రోవర్ కమిషనర్గా రమేష్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్ గా శ్రీకాళహస్తి చెందిన టి రమేష్ బాబు ఎన్నికయ్యారు. తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తిరుపతి జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా విద్యాశాధికారి అధికారి వి శేఖర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో శ్రీకాళహస్తికి చెందిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లు, ఉపాధ్యాయులకు చోటు లభించింది. జిల్లా రోవర్ కార్యా లయ కమిషనర్ గా టి రమేష్ బాబు, ట్రైనింగ్ గైడ్ కమిషనర్ గా సి సావిత్రి, కమిషనర్గా పార్వతి, యూత్ కమిటీ ఛైర్మన్ గా షేక్ అజారుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శిగా విద్యాసాగర్, ట్రైనింగ్ కౌన్సిలర్లు గా సుబ్రమణ్యం, మురళి ఎన్నికయ్యారు. యూత్ కమిటీ సభ్యులుగా ధనుష్ ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. పాత్రికేయుడిగా పనిచేస్తూ మరోవైపు భారత్ అండ్ స్కౌట్ గైడ్స్ ద్వారా సామాజిక సేవ చేస్తున్న రమేష్ బాబు జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్ గా ఎంపిక కావడంపై పలువురు అభినందనలు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమావేశం

ప్రజాశక్తి - రేణిగుంట: స్నేహితుల అభివృద్ధికి పరస్పరం సహకారం అందించు కున్నప్పుడే పూర్వ విద్యార్థుల కలయికకు సార్థకత లభిస్తుందని రేణిగుంట జిల్లా పరిషత్ పాఠశాల 1993-94 విద్యార్థుల బృందం అభిప్రాయ పడింది. రేణిగుంట మామండురు ఫారెస్ట్ విడిది భవనాల వద్ద రేణిగుంట జిల్లా పరిషత్ పాఠశాల 1993-94 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలసి సరదాగా గడిపారు. ఒకరికొకరు ప్రేమ ఆప్యాయతలతో పలకరించుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహం గా గడిపారు. ప్రభుత్వ పరంగా పథకాల కోసం తనను సంప్ర దించాలని తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ రసూల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుం ట జిల్లా పరిషత్ పూర్వ విద్యార్థులు పాండు, గజేంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

మార్కెట్లోకి నూతన కియా ఉత్పాదన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉత్తమ కార్ల ఉత్పాదక సంస్థ కియా ఎలక్ట్రికల్ విభాగంలో కియా ఈవి 6 ను మార్కెట్లోకి విడుదల చేసింది. చెన్నై బెంగుళూరు రహదారిలో ఉన్న హెూషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ కియా కార్ షోరూమ్ లో బుధవారం కియా ఈవి 6 ఎలక్ట్రికల్ కారును షోరూం మేనేజింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి, డైరెక్టర్ చెరుకు నిరంజన్, సి.భారతి, సి.హెూషిమా రెడ్డి, సి.అనీష్ రెడ్డి పాల్గొని మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా జగన్నాథ రెడ్డి మాట్లాడుతూ కియా ఈ 6లో అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈవి 6 కారు బ్యాటరీకి 8 సంవత్సరాలు, లేదా లక్షా 60వేల కిలోమీటర్ల వరకు వారంటి ఇస్తున్నామన్నారు. కారు ఎక్స్ షోరూం ధర 60.95 లక్షలు ఉందన్నారు. ఈ విడుదల కార్యక్రమంలో షోరూం సీనియర్ మేనేజర్ రాజ్ కుమార్, మేనేజర్ సోమనాథ్ పాల్గొన్నారు.

మార్కెట్లో కారును విడుదల చేస్తున్న దృశ్యం

In The Court of the Additional Senior Civil Judge of Tirupati

O.S.No. 204/2017

O.Venkata Reddy ...Plaintiff

V/s

C.Ramamurthy (Died) & Others ...Defendants

SUIT SUMMONS TO THE DEFENDANT NO.3

D3) C.Jayakumar S/o Late C.Ramamurthy, Panakam Village & Post Tirupati Rural Mandal, Tirupati Dist.

Please take Notice that the plaintiff filed the above suuit in the Honourable Court and it is posted to 27.12.2023 for your appearance before the above said Court you have got any objections or through an advocate and file Your objections. If you fail to do so the matter will be decided Exparte.

Hearing Date: 27.12.2023

I.C.S. REDDY

Advocate for Plaintiff, Tirupati

Cell: 9246999809

IN THE COURT OF ADDITIONAL SENIOR CIVIL JUDGE :: TIRUPATI

O.S.NO. 228 / 2016

Somalapalli Sudhakar Reddy ....Plaintiff

Vs

M. Chandrasekhar Reddy & Others ....Defendents

Suit Summons to the Defendant No. 90 through paper publication

To

90. P. Kesavulu Reddy,
S/o. Late. P. Venkatesa Reddy,
Koramenugunta Village,
Tirupati Urban Mandal,
Tirupati District.

Please take notice that the above matter is posted to 29-01-2024 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 a.m or else you with be set exparte and the case will be proceded in your absence.

Hearing date : 29-01-2024.

M. Vani,
P. Muralikrishna Reddy,
Advocates, Tirupati

TIRUPATI URBAN DEVELOPMENT AUTHORITY, TIRUPATI.

Roc.No.1501/G1/2023 Date: 20-12-2023

PUBLIC NOTICE

TUDA has prepared Road Development Plan for formation of 80 feet road as 1st Phase within the proposed 150 feet wide Master Plan Road from Cherlopalli Junction to 200 feet wide National High Way Road at Peruru (Vakulamatha Temple), Tirupati Rural Mandal as per Sanctioned Master Plan.

The Road Development Plan/Master Plan extracts showing the above mentioned road is placed in the Notice Board at TUDA Office and also in TUDA web site in www.tudaap.in.

Hence, the general public are hereby informed to submit any objections/suggestions in this regard within 15 days from the date of this publication, to the Vice Chairman, TUDA pertaining to the above proposals failing which it will be construed that there are no objections/ suggestions etc., and the above proposals will be processed as per rules

Vice Chairman,
Tirupati Urban Development Authority, Tirupati.

In The Court of the I Additional Junior Civil Judge: Tirupati

I.A.No.566/2023, O.S.No. 556/2016

P.Koumudi ...Petitioner/Plaintiff

V/s

Kommineni Krishnama Naidu & Others ...Respondents/Defendants

NOTICE TO RESPONDENT NO.2

R2) Kommineni Sreedhar Naidu S/o K.Krishnama Naidu, Kotala Village and post, Chandragiri Mandal, Tirupati District

Please take notice to the above petition filed by the petitioner/plaintiff to amend the decree copy in the he above suit is posted to 23.01.2024 for your appearance before I Additional Junior Civil Judge, Tirupati at 10.30 a.m., either in person or through an Advocate and file your objections. Otherwise your matter will be decided exparte.

Hearing Date: 23.01.2024

K.GURRAPPA NAIDU
K.NARAYANA REDDY
Advocates, Tirupati